www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 3 ఆగస్టు 2024

5

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

డాక్టర్ ఎంజిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు అన్నారు. నగర పంచాయతీ పరిధిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ కట్టా శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఎంఎల్ఎ సుబ్బరాజు పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ జూనియర్ కళాశాలకు అవసరమైన మౌలిక సదుపా యాలు కల్పన కు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. కార్యక్రమంలో గుత్తుల సాయి, చెల్లి అశోక్, ములపర్తి బాలకష్ణ, పిల్లి నాగరాజు, కాశి రామచంద్రరావు, అడబాల సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలు అందజేస్తున్న ఎంఎల్ఎ సుబ్బరాజు

పంట నష్టాన్ని అంచనా వేయాలి

- జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్
- మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

ప్రజాశక్తి-అమలాపురం

గోదావరి వరదల మూలంగా నష్టపోయిన వ్యవసాయ, ఉద్యాన పంటల నష్ట పరిహారాల అంచనా వేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ ఆదేశించారు. పంట నష్టపరిహారం అంచనా గణనను ఈనెల నాలుగో తేదీ లోపు పూర్తి చేయాలనారు. దీనిపై నివేదికను ఈనెల 10వ తేదీ నాటికి జిల్లా యంత్రాంగానికి సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నుంచి మండల స్థాయి వరకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గోదావరి వరదలు అనంతరం ముంపు ప్రభావిత ఆవాసాల్లో చేపట్టాల్సిన పారిశుధ్యం, వైద్య సేవలు, సురక్షిత తాగునీరు సరఫరా, డ్రయినేజీల్లో ఉన్న మురుగు నీరును అవుట్ ఫాల్స్ స్లూయిజ్ గేట్లు తెరిచి దిగువకు విడుదల చేయడం, వ్యవసాయ ఉద్యాన పంట నష్టాల గణన అంశాలపై మండల స్థాయి అధికారులకు పలు సూచనలుచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరద పరిస్థితులను ఎదుర్కొన్న తర్వాత ప్రస్తుతం చివరి ప్రమాద హెచ్చరికను కూడా ఉపసంహరించుకున్నారని అన్నారు. ముంపు ప్రభావిత ఆవాసాల్లో పారిశుధ్య ప్రక్రియను సమగ్రంగా నిర్వహిస్తూ బురద చేరిన ప్రాంతాల్లోని బురదను తొలగించి బ్లీచింగ్ చేస్తూ అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు. క్రిమి కీటకాలు వ్యాప్తికి ఆస్కారం లేకుండా క్రిమిసం హారక ద్రావణాన్ని పిచికారీ చేస్తూ సాయంత్రం వేళలో ఫాగింగ్ చేపడు తూ దోమల వ్యాప్తిని నివారించాలని సూచించారు.. గ్రామపంచాయతీ సిబ్బంది, ఎంపిడిఒలు పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాల న్నారు. వైద్య ఆరోగ్యశాఖ ముంపు బాధి తుల ఆరోగ్య భద్రత కోసం చర్యలు చేపట్టడంతో పాటుగా నీటి ద్వారా సంక్రమించే డయేరియా జ్వరాలు, తదితర వ్యాధుల పట్ల అప్రమ త్తంగా వ్యవహరిస్తూ సకాలంలో అవసరమైన ఔషధాలు అందించి అనారోగ్య పరిస్థితులను పూర్తిగా చక్కదిద్దాలని ఆదేశించారు. పాము కాటు నివారణ ఔషధాలను, సాధారణ ఔషధాలను అందు బాటులో ఉంచుకోవాలన్నారు. కీటక జనిత వ్యాధుల నియంత్రణ చర్య లను వేగవంతం చేయాలన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాలతో పాటు ఆవాసాల్లో అనారోగ్య పరిస్థితులను పూర్తిగా చక్కదిద్దాలని ఆదేశించారు. కాచి చల్లార్చిన నీరు తాగడం వల్ల చాలా వరకు వ్యాధులు సంక్రమించవని ఆ దిశగా ముంపు ఆ దిశగా ముంపు ప్రభావిత ప్రాంతాలలో అవగాహన పెంపొందించాలని సూచించారు. గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య విభాగం వారు సిపి డబ్ల్యూఎస్ స్కీముల వద్ద ఓహెచ్ ఎస్ఆర్ బ్లీచింగ్ క్లోరినేషన్ ప్రక్రియలు సమర్ధవంతంగా చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా పైప్ లైన్ వాల్వులు ,తదితర త్రాగునీటి సరఫరా వ్యవస్థలను క్లోరినేషన్ తో శుద్ధి చేయాలని సూచించారు. జలవనరుల, డ్రయినేజీ విభాగాలు ఇంజనీర్లు డ్రయినేజీల్లో ఉన్న మురుగునీరును అవుట్ ఫాల్ స్లూయిస్ ద్వారా దిగువకు విడుదల చేయాలన్నారు. అదేవిధంగా పంట కాలువలలో అవసరాలకు అనుగుణంగా సాగునీటిని విడుదల చేయా లన్నారు. వ్యవసాయ శాఖ వారు పంట నష్టాల గణన మార్గదర్శకాల కు అనుగుణంగా నిర్దేశిత ప్రొఫార్మా లో పంట నష్టాలను గణించి వారు నివేదికను రైతు సేవా కేంద్రాలలో ప్రదర్శించాలన్నారు. ఇంకా ఎవరైనా రైతులు మిగిలి ఉంటే లేదా వారి వద్ద నుండి గ్రీవెన్స్ లు వస్తే వాటిని కూడా పరిశీ లించి సమగ్రమైన నివేదికను రూపొందించాలన్నారు. ఇప్పటివరకు పంటలు సుమారు 14 మండ లాల్లో ముంపు బారిన పడ్డాయని 33 శాతం పైబడి పంట నష్టాలు సంభవించిన వాటిని మాత్రమే మార్గదర్శకాలు అనుగుణంగా రూపొందించాలన్నారు. అంటు వ్యాధులు ప్రబల కుండా పశు కళేబరాలు పైనుంచి ముంపు ద్వారా వచ్చిన యెడల వాటిని వెంటనే కిరోసిన్ తో దహనం చేయాలని ఆదేశించారు వరద ప్రభావిత మండలాలకు నియమించిన ప్రత్యేక అధికారులు పారిశు ధ్యం, వైద్య సేవలు పంట నష్టాల గణన తాగునీటి సరఫరా వ్యవస్థల్లో ప్రస్తుతం చేపడుతున్న పనులను నిశితంగా పర్యవేక్షించాల న్నారు ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి, జిల్లాస్థాయి అధికారులు పాల్గొ న్నారు.

వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జెసి, జిల్లా స్థాయి అధికారులు

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని రామచంద్రపురం ఎంఎల్ఎ, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. ఆయన శుక్రవారం రాత్రి పట్టణంలో నాలుగో వార్డులో పర్యటించారు. ఇక్కడగల సమస్యలను అడిగి తెలుసుకొని త్వరలోనే వాటికి పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. పలు సమస్యలపై ప్రజలు లిఖితపూర్వకంగా మంత్రికి ఫిర్యాదు చేశారు. కార్యక్రమం లో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్, ఉమ్మడి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న మంత్రి సుభాష్

ఒలుపు కార్మికుల సమస్యల పరిష్కారానికి వినతి

అమలాపురం రూరల్: ఒలుపు కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ ఆర్‌సిపిఐ, పిడబ్ల్యుయుఐ జిల్లా కార్యదర్శి మూత్తాబత్తుల నాగమణి, కొట్టాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రామచంద్రపురంలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఆమె మాట్లాడుతూ కార్మికుల సమస్యలను మంత్రికి వివరించారు .కార్మికుల సమస్యలను ప్రభుత్వ దష్టికి తీసుకువెళ్లి తగిన న్యాయం జరిగేలా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఒలుపు సంఘం ప్రెసిడెంట్ సత్య ప్రకాష్, సెక్రటరీ కె తాతారావు, తరెట్ల సత్య నారాయణ, వాసంశెట్టి పెంటారావు, మోత అర్జున్ రావు,ఏడుకొండలు,శ్రీను, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై వినతి

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) అమలాపురం మండల శాఖ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై శుక్రవారం మండల విద్యాశాఖ అధికారి గుబ్బల సూర్య ప్రకాశానికి (అమలాపురం) వినతి పత్రంఅందజేశారు.జిఒ నెం.117 రద్దు, పాత పద్ధతిలో పాఠ శాలల కొనసాగింపు, రాష్ట్ర వ్యాప్తంగా ఒకే సిలబస్, ఒకే పరీక్ష విధానం, ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయడం, ఉన్నత పాఠశాల్లో రెండు మీడియంలు సమాంతరంగా కొనసాగించడం,పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించుట తదితర సమస్యల పరి ష్కారం గురించి ఎంఇఒకు విన్నవించారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ మేరీ రూతు, మండల శాఖ అధ్యక్షులు పివిఎస్ చంద్రరావు, ప్రధాన కార్యదర్శి కెవిఎన్.గౌడ్, కె.కిషోర్ కుమార్, ఎం.రవికుమార్, ఎన్.వెంక టేశ్వరరావు, పి.గణేష్ కుమార్, జె.గౌతమ్, సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.

ఎంఇఒకు వినతిపత్రం అందజేస్తున్న యుటిఎఫ్ నాయకులు

కోటిపల్లి- నరసాపురం రైల్వే లైన్ ఎలైన్మెంట్ ప్రతిపాదన

అమలాపురం

కోటిపల్లి- నరసాపురం రైల్వే లైన్ కు సంబంధించి ఎలైన్మెంట్ పలు ప్రతిపాదనలు ఉన్నా యని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. వీటిపై రైల్వే ఒఎన్‌జిసి, గెయిల్, ఆర్అండ్‌బి జలవ నరుల శాఖ స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు జాతీయ రహదారుల అధికారులతో సంప్రదింపులు పూర్తి స్థాయిలో జరుపుతూ అందరికీ ఆమోదయోగ్యమైన ఒక ఎలైన్మెంట్ ప్రతిపాదనను ఎంపిక చేస్తామని ఆయన తెలిపారు. శుక్రవారం రాష్ట్ర రవాణా, రహదారులు భవనాలశాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కోటిపల్లి- నరసాపురం రైల్వే లైన్ ఎలైన్మెంట్ ప్రతిపాదనలపై జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్‌తో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ 57.21 కిలోమీటర్ల మేర రూ. 21.20 కోట్లతో మంజూరు అయిం దని దీనిలో 75 శాతం కేంద్రం వాటా గా మిగిలిన 25 శాతం రాష్ట్ర వాటా గా నిర్ణయించారని తెలిపారు. కోటిపల్లి-అమలాపురం రైల్వేలైన్‌కు సంబంధించి పూర్తి స్థాయిలో ఇప్పటికే సేకరించిన భూములను ఒక నెల వ్యవధిలో రైల్వే శాఖకు అప్పగించాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. ఎలైన్మెంట్ ప్రతిపాదనలను అన్నింటిని క్రోడీకరించి అన్ని విధాలుగా ఆమోదకరమైన ఒక ఎలైన్మెంట్ను రెండు నెలల కాలంలో అక్టోబర్ మొదటివారం నాటికి రూపొందించి సమర్పిస్తామన్నారు. కార్య క్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి, ఆర్‌డిఒ జి.కేశవర్ధన రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ చిన్నబాబు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మాచవరంలో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-అమలాపురం

లీగల్ లిటరసీ క్యాంపుల్లో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సౌజన్యంతో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల మూడో తేదీ శనివారం అంబాజీపేట మండలం మాచవరం గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు వైద్య శిబిరం నిర్వహిస్తు న్నట్లు రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వి నరేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య శిబిరాన్ని గ్రామస్తులు వినియోగించుకుని ఆయన విజ్ఞప్తి చేశారు.

నిబంధనలకు విరుద్ధంగా భోజనశాలకు శంకుస్థాపన

ప్రజాశక్తి-అంబాజీపేట

హైస్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలకు నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ అంబాజీపేట హైస్కూల్లో మేనేజ్‌మెంట్ కమిటీ ఛైర్మన్ అరిగెల రామతులసికాశీ శుక్రవారం నిబంధనలకు విరుద్ధంగా భోజనశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. హైస్కూల్ ఆవరణలో అధికారులకు, ప్రజా ప్రతినిధులకు తెలియపరచకుండా శంకు స్థాపన చేయించిన తీరుపై విమర్శకులు వినిపిస్తున్నాయి. ఈ నెల 8 న మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఈ నెల 1న నోటిఫికేషన్ జారీచేశారు. ఇటువంటి పునరావృతమవకుండా ఉన్నతాధికారులు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

హైస్కూల్లో శంకుస్థాపన చేస్తున్న రామతులసికాశీ

వరద బాధితులకు నిత్యావసరాల అందజేత

బోడసుకుర్రు గ్రామపరిధిలో నిత్యావసరాలు అందిస్తున్న సర్పంచ్

ప్రజాశక్తి - యంత్రాంగం

వరద ముంపు బాధితులకు శుక్రవారం నిత్యావసరాలను, పాడిరైతులకు పశుగ్రాసాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సేవాసంస్థల నిర్వాహకులు అందజేశారు.

అమలాపురం(అల్లవరం): బోడసకుర్రు గ్రామ పంచాయతీ పరిధిలో కమశాలమామిడి, జగనన్నకాలనీ, కుమ్మరి కాలవ పక్కనే ఉన్న ఇల్లు వరద ముంపు ప్రాంతాలలో నిరాశ్రయులైన ఆరవై బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తక్షణ సహాయంగా వచ్చినటువంటి నిత్యావసరాలను గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి శుక్రవారం అందజేశారు. ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల బియ్యం, కేజీ ఉల్లిపాయలు, కేజీ బంగాళదుంపలు అందించారు. కార్యక్రమంలో విఆర్ఒ గెద్దాడ సత్యనారాయణ, మట్టపర్తి శ్రీను, కుడుపూడి ఈశ్వరరావు, దొమ్మేటి రాజు, మట్టపర్తి బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

శేరిలంకలో రూ.20 లక్షల నిత్యావసర సరుకుల పంపిణీ

రామచంద్రపురం: కె.గంగవరం మండలం లోని శేరిలంక గ్రామంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లాకు చెందిన బాల వికాస స్వచ్ఛంద సేవా సంస్థ రూ.20 లక్షలు విలువైన నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అమెజాన్ సంస్థ వారి ఆర్థిక సహకారం, డొనేట్ కార్ట్ సంస్థ సౌజన్యం తో అంబేద్కర్ కోనసీమ జిల్లా లోని వరద ముంపునకు గురి అయిన 12 గ్రామాలలో రూ. 20 లక్షల రూపాయల నిత్యావసర సరుకులు, షెల్టర్ కిట్స్‌ను 500 కుటుంబాలకు అందజేశారు. ప్రోగ్రాం మేనేజర్ శివరామ్ మాట్లాడుతూ అమెజాన్ కంపెనీ నాలుగేళ్లగా ప్రకతి వైపరీత్యాల సమయం లో బాధితులకు బాల వికాస సంస్థ ద్వారా సహాయం చేస్తుందన్నారు. మేనేజర్ ఫ్రాన్సిస్ రెడ్డి, బాల వికాస గత 47 సంవత్సరాలుగా 8 రాష్ట్రాల్లో 7000 గ్రామాల్లో సుమారు 70 లక్షల మందికి వివిధ పథకాల ద్వారా లబ్ధి ని చేకూరుస్తుందని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో బాల వికాస సంస్థ కోఆర్డినేటర్ లు అబ్బులు, కిరణ్, శేరీలంక గ్రామానికి చెందిన డేనియల్ రాజ్, మార్క్, ఇతరులు పాల్గొన్నారు.

పశువులకు పశుగ్రాసం పంపిణీ

అయినవిల్లి: వీరవల్లిపాలెం గ్రామంలో గోదావరి వరదలకు మేతలేక విలవిలలాడుతున్న పశువులకు ప్రభుత్వం సమకూర్చిన పశుగ్రాసాన్ని వీరవల్లిపాలెం సర్పంచ్ సలాది బుచ్చిరాజు చేతుల మీదుగా పాడి రైతులకు పంపిణీ చేశారు గోదావరి వరదలు, అధిక వర్షాలకు పశువులకు పశుగ్రాసం పాడి రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ దష్టిలో పెట్టిన వెంటనే పశుగ్రాసాన్ని అందించారని సర్పంచ్ తెలిపినారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు అడపా వెంకట నాగభూషణం, మాజీ ఎంపిపి సలాది పుల్లయ్య నాయుడు, జనసేన పార్టీ నాయకులు ముద్రగడ వెంకట సత్య సుబ్బారావు, టిడిపి మండల యువత అధ్యక్షులు మేడిశెట్టి అంజిబాబు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు మేడిశెట్టి సత్తిబాబు, కామిశెట్టి నాగబాబు, దామిశెట్టి గాంధీ, వెటర్నరీ డాక్టర్లు, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

పాడి పంటలకు ప్రాధాన్యత

ఆలమూరు: ఏపిలో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం పాడి పంటలకు ప్రాధాన్యత ఇస్తుందని కొత్తపేట నియోజకవర్గ జనసేన అధ్యక్షుడు బండారు శ్రీనివాసరావు పేర్కొన్నారు. లంకల్లో ఇటీవల గోదావరికి వరదలతో పశు పోషకలకు పశు గ్రాసం కొరత ఏర్పడడంతో స్థానిక నాయకుల ద్వారా సమాచారం అందుకున్న బండారు సోదరులు జిల్లా పశు సమర్ధక శాఖ అధికారులతో చర్చించి తక్షణ సాయంగా మండలంలోని మూలస్థాన అగ్రహారంలో 45 మంది రైతులకు 4 టన్నుల పశుగ్రాసం మంజూరు చేయించారు. శుక్రవారం స్థానిక పశు వైద్యశాల వద్ద ఆలమూరు వెటర్నరీ ఎడి ఎల్.అనితతో కలిసి రైతులకు పంపిణీ చేశారు. అలాగే అన్ని పశువులకు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా వ్యాధి నిరోధక టీకాలను అందజేశారు. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు సూరపరెడ్డి సత్య, సర్పంచులు సంగీత సుభాష్, ఎంపిటిసిలు సభ్యులు జాంపోలు నాగేశ్వరరావు, తమ్మన భాస్కరరావు, మాజీ ఎంపిటిసి నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, నేతలు సలాది జయప్రకాష్ నారాయణ, తోరాటి అర్జున్ పలువురు రైతులు పాల్గొన్నారు

పశుగ్రాసాన్ని పంపిణీ చేస్తున్న వీరవల్లిపాలెం సర్పంచ్ బుచ్చిరాజు

మూలస్థానం అగ్రహారంలో పశుగ్రాసం అందజేస్తున్న శ్రీనివాస్

శేరిలంకలో నిత్యావసరాల పంపిణీ

తగ్గుముఖం పట్టిన గోదావరి

కపిలేశ్వరపురం : గోదావరి వరద శుక్రవారం తగ్గుముఖం పట్టింది. దీంతో లంక లంక గ్రామాల్లోని పంటలు ముంపునీటి నుంచి తేరుకుంటున్నాయి రోడ్ల పై నుంచి వెళ్లిన వరద నీరు తగ్గుముఖం పట్టడంతో ప్రజలు ప్రయాణాలుసాగిస్తున్నారు. పశువులను మేరక ప్రాంతానికి తరలించారు.

నదీ కోత నివారణకు రక్షణ చర్యలు

ముమ్మిడివరం: గోదావరి నది కోతకు గురవుతున్న ప్రాంతాఋఎష్ఙు నివారణకు రక్షణ చర్యలు చేపట్టేందుకు తక్షణమే అంచనాలను రూపొందించాలని జలవనరుల శాఖ అధికారులను ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు ఆదేశించారు. ముమ్మిడివరం మండలంలో నదీ కోతకు గురి అవుతున్న లంక గ్రామాలలో శుక్రవారం సంబంధిత శాఖాధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. దీనిలో భాగంగా పల్లవారిపాలెం వివేకానంద వారధి, లంకా ఆఫ్ ఠానేలంక, కునాలంక, సలాదివారిపాలెం తదితర లంక గ్రామాల్లో నదీకోతకు గురవుతున్న ప్రదేశాలను ఆయన పరిశీలించారు ఈ పరిశీలనలో గుత్తుల సాయి, చెల్లి అశోక్, గోదాసి పుండరీష్, పళ్ళ రాజబాబు, అర్ధాని శ్రీనివాసరావు, రంకిరెడ్డి రాంబాబు మరియు జల వనరుల శాఖాధికారులతో పాటు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురంలో పుష్కర ఘాట్ వద్ద తగ్గిన వరద

పెదపట్నంలో బురదమయంగా కరకట్ట రహదారి

ఆధునికీకరణకు నోచుకోని కరకట్ట

ప్రజాశక్తి -మామిడికుదురు

నాగులంక నుంచి గోగనమఠం వరకు వైనతేయ కుడి కరకట్ట 28 కి.మీ మేర విస్తరించి ఉంది. వరద ఉధృతి సమయంలో కరకట్ట సమీప గ్రామాల వారికి అత్యవసరముగా ఉపయోగపడే ఏటిగట్లు బురదమయంగా మారడంతో కరకట్ట వెంబడి గ్రామాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పూర్తిస్థాయిలో కరకట్ట విస్తరణ చేయకపోవడం చేసినచోట్ల కరకట్ట ఉపరితలంపై గ్రావెల్ రోడ్లు నిర్మించకపోవడంతో వర్షాకాలంలో బురద మయంగా మారి రాకపోకలకు తీర గ్రామాల వారు అవస్థ పడుతున్నారు. వరద ఉధృతి సమయంలో సమీపంలో బాధిత కుటుంబాలు కరకట్టపై తాత్కాలికంగా గుడారాలు, పందిళ్లు వేసుకొని వాటిలో పశుగ్రాసాలను, పశువులను తరలించుకోవడం, ముంపునకు గురయ్యే ఇళ్లలో సామగ్రి కరకట్టపై భద్రపరుచుకునేవారు. కరకట్ట పై రోడ్డు ఉంటే బాధితులకు సహాయక చర్యలకు అధికారులకు కూడా ప్రయోజనకరంగా ఉండేది. కరకట్ట బురదగా ఉండటంతో పెదపట్నం, రత్నాపురం వాసులు మండల కేంద్రమైన మామిడికుదురు రాక పోకలకు దగ్గర మార్గమైన కర కట్టపై కి.మీ మేర బురదలో అవస్థ పడుతున్నారున. కరకట్ట విస్తరించి నంత మేర గ్రావెల్ రోడ్డు వేసి వర్షాలు, వరదల సమ యంలో అసౌ కర్యం కలగకుండా ప్రజాపతినిధులు కార్యాచరణ చేయాలని పెదపట్నం ఉపసర్పంచ్ కొమ్ముల నందు బాబు అన్నారు.

కార్టూ'నిజం'



చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

కొనసాగిన పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-యంత్రాంగం

ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ శుక్రవారం కూడా కొనసాగింది. ప్రజాప్రతినిధులు, అధికారులుపాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు.

పూర్తి వికలాంగులకు సత్వర న్యాయం

ఆలమూరు: పూర్తి స్థాయిలో వికలాంగత్వం కలిగి ఉండి, మంచాలకే పరిమితమైన వారికి సత్వర న్యాయం జరుగుతుందని టిడిపి మండల అధ్యక్షుడు మెర్ల గోపాలస్వామి పేర్కొన్నారు. చొప్పెల్లకు చెందిన అనుసూరి అనంత లక్ష్మి పూర్తి వికలాంగురాలు. అయితే ఆమెకు అన్ని అర్హతలు ఉన్నా గత నెలలో పింఛను రూ. 6 వేలు మాత్రమే అందడంతో కూటమి నాయకులు ఈ అంశాన్ని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు దృష్టికి తీసుకు వెళ్లి పూర్తి పెన్షన్ మంజూరయ్యేలా చర్యలు చేపట్టి శుక్రవారం అందజేశారు. ఇలా గ్రామంలో రూ.15వేలు పెన్షన్ తీసుకుంటున్న లబ్ధిదారులు సుమారుగా 15 మంది వరకు ఉన్నారన్నారు. వీరందరి సమస్యపై వెంటనే స్పందించిన శాసనసభ్యులు పూర్తి అర్హతలు గుర్తించి పింఛన్ అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. దానితో అధికారులు అర్హతలన్నీ పరిశీలించి ఈనెల పూర్తి పింఛను మంజూరు చేశారు. దీంతో శుక్రవారం అధ్యక్షుడు మెర్ల ఆధ్వర్యంలో వారి ఇళ్లకు వెళ్లి స్వయంగా రూ.15 వేల పింఛన్ అందజేశారు. మెర్ల వెంట టిడిపి గ్రామ అధ్యక్షుడు బల్ల హరికష్ణ, జాంపోలు వెంకట్రావు, ఆకుల అన్నవరం, తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

చొప్పెల్లలో లబ్ధిదారునికి పింఛను అందజేత

వైజాగ్ ఆసుపత్రికి వెళ్లి పెన్షన్ అందజేత

కపిలేశ్వరపురం: అనారోగ్యంతో విశాఖలో వైద్య సేవలు పొందుతున్న మహిళకు మానవతా దృక్పథంతో గ్రామ విఆర్ఒ పలివెల జేజిబాబు శుక్రవారం అక్కడికి వెళ్లి రూ.10వేలు పెన్షన్ అందజేశారు. కపిలేశ్వరపురం గ్రామానికి చెందిన పి.జయలక్ష్మి వైజాగ్ ఆసుపత్రిలో డయాలసిస్ చేయించుకు ంటున్నారు.

వైజాగ్‌లో మహిళకు పెన్షన్ అందిస్తున్న విఆర్ఒ జేజిబాబు

కాకినాడ ఆసుపత్రికి వెళ్లి..

మామిడికుదురు: కాకినాడ ప్రయివేట్ ఆసుపత్రిలో ఐదు రోజుల నుంచి వైద్య సేవలు పొందుతున్న ఈదరాడ కుచెందిన పట్టాభిరామయ్యకు మానవతా దృక్పథంతో సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్ వినయ్ కుమార్ శుక్రవారం అక్కడికి వెళ్లి పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చుట్టగుల్ల లక్ష్మి స్థానికులు అభినందించారు.

గొల్లవిల్లి జెడ్‌పి పాఠశాల విద్యార్థులకు అభినందన

విద్యార్థుల రూపొందించిన ప్రాజెక్ట్‌కు దేశంలో 376వ స్థానం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

దేశవ్యాప్తంగా ప్రకటించిన అటల్ మారథాన్ స్కూల్ ఇన్నోవేషన్ స్కీం పోటీల ఫలితాల్లో గొల్లవిల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల దేశంలోనే గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులను పలువురు అభినందించారు. వివరాలు ఇవి.. దేశవ్యాప్తంగా పాఠశాల విద్యార్థులు రూపొందించిన ఎంపిక కాబడిన 500 ల ప్రాజెక్టులలో గొల్లవిల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు తయారుచేసిన కుట్టి ఫ్లోర్ క్లీనర్ 2కె 24 ప్రాజెక్టు దేశంలోనే 376 స్థానంలో నిలిచింది. మెడికల్ గా వీల్ చైర్ లో కూర్చునే వృద్ధులకు ఉపయోగపడటంతో పాటు ప్రతిరోజు నేలను శుభ్రం చేసుకునేందుకు ఈ ప్రాజెక్టు ఉపయోగపడుతుంది.ఈ ప్రాజెక్టు పనిని మొబైల్ ఫోన్ ద్వారా కూడా ఉపయోగించవచ్చని దీని ద్వారా డబ్బు సమయం ఆదా అవుతుందని ప్రాజెక్టు తయారుచేసిన విద్యార్థులు తెలిపారు. ప్రాజెక్టును కల్పనా చావ్లా టీమ్ విద్యార్థులు ఎం.తనుష్ తేజ, నూకల రేవతి దివ్య భాను తయారు చేశారు. తమకు హెచ్ఎం ఎల్.రాణి, సైన్స్ ఉపాధ్యాయులు అబ్బిరెడ్డి వెంకట రామకృష్ణ, అడబాల శ్రీనివాసరావు,నల్లా శ్రీనివాసరావు ఉపాధ్యాయులు ప్రోత్సాహం అందించారని వారు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులను ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు, సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ,ఎంపిటిసి దోనిపాటి బాలమ్మ, మాజీ సర్పంచ్ అరిగెల నానాజీ కూటమి నాయకులు చీకట్ల ఏసుబాబు,మంచెం బాలకష్ణ,సలాది నాగరాజు, డిఇఒ కమల కుమారి, డివైఇఒ, జి.సూర్యప్రకాష్, డిఎస్ఒ జివిఎస్ సుబ్రహ్మణ్యం , ఎంఇఒలు కె.కిరణ్ బాబు, ఎస్.సత్యకృష్ణ తదితరులు అభినందించారు.

ప్రాజెక్టు తయారుచేసిన విద్యార్థులతో గ్రామస్తులు, ఉపాధ్యాయులు

నేరాలు ఘోరాలు

సెల్ ఫోన్ చోరీ

ప్రజాశక్తి - సామర్లకోట

బైక్‌పై వెళుతూ పడిపోయినట్లు నటించి సాయం చేసిన వ్యక్తి సెల్‌ఫోన్‌ను ఎత్తికుపోయిన సంఘటన పట్టణంలోని మెహర్ కాంప్లెక్స్ సెంటర్‌లో శుక్రవారం చోటుచేసుకుంది. ఒడిస్సా నుంచి సామర్ల కోట ఇండస్ట్రీయల్ ఎస్టేట్‌లోకి నువ్వుల లోడును తీసుకొచ్చిన మాగాపు మాణిక్యాలరావు మెహర్ కాంప్లెక్స్ సెంటర్‌లో టీ తాగాడు. అదే సమయంలో అటుగా ఇద్దరు యువకులు ద్విచక్రవాహనంపై వెళ్తూ పడిపోయారు. బైక్‌ను లేపమని మాణిక్యాలరావును కోరారు. దీంతో మానవతాదృక్పథంతో పడిపోయిన బండిని లేపాడు. అదే సమయంలో మాణిక్యాలరావు జేబులో ఉన్న సెల్‌ఫోన్‌ను ఒక్కసారిగా ఆ యువకులు గుంజుకుని పరారయ్యారు. బండికి నెంబర్ ప్లేట్ లేదని, బాధితుడు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

చినగాడవిల్లిలో గురువారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో తాటాకిల్లు తగ్గమై కుటుంబం సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలారు. ఈ అగ్ని ప్రమాదంలో పెనుమాల వెంకటేశ్వరరావుకు చెందిన తాటాకిల్లు దగ్ధమైంది. అగ్ని ప్రమాదానికి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా చెబుతున్నారు. మంటలను స్థానికులు ముమ్మిడివరం అగ్నిమాపక సిబ్బంది ఆర్పి వేశారు. ఆస్తి నష్టం సుమారు రూ.3 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. బాధిత కుటుంబాన్ని శుక్రవారం సర్పంచ్ బద్రి బాబ్జి, ఎంపిటిసి సభ్యుడు నిమ్మకాయల రాము, ఆర్ఐ ఎంవి.రమణ పరామర్శించి తక్షణ సాయంగా 10 కేజీల బియ్యం అందజేశారు. ప్రభుత్వ పరంగా కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు.

గాయపరిచిన వారిపై కేసు నమోదు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఒక వ్యక్తి ని కొట్టి గాయపరిచిన వ్యక్తులపై శుక్రవారం పోలీసులు కేసు నమోదు చేశారు. వారి వివరాలు ప్రకారం మండలంలోని ర్యాలీ గ్రామానికి చెందిన అయినం సతీష్ తాపీ పని చేసుకుంటూ జీవిస్తాడు. ఈనెల 1న రాత్రి గ్రామంలోని చాకలిపేటలో ఉండగా పాత కక్షల నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన బబ్లు, సతీష్, విజయ్ కలిసి అయినం సతీష్‌తో గొడవ పడ్డారు. అతనిని ఇనుప రాడ్డుతో తలపై కొట్టారు. దీంతోగాయపడిన అతను కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆసుపత్రి నుండి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్ శ్రీనివాసు శుక్రవారం తెలిపారు.

మద్యం విక్రేత అరెస్ట్

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఎటువంటి అనుమతులు లేకుండా మద్యం విక్రయిస్తున్న ఒక వ్యక్తిని పోలీసులు అదుపులో తీసుకున్నారు. వారి వివరాల ప్రకారం మండలంలోని వాడపల్లి గ్రామానికి చెందిన పైడికొండల శ్రీనివాస రావు ఎటువంటి అనుమతులు లేకుండా నిబంధనలను విరుద్ధంగా మద్యం అమ్ముతున్నాడు. విశ్వసనీయ సమాచారం మేరకు పైడికొండల శ్రీనివాసురావు దుకాణంపై ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ శుక్రవారం తన సిబ్బందితో దాడి చేసి తనిఖీలు నిర్వహించారు. అతని నుంచి రూ.1,989 విలువ చేసే 13 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - గోకవరం

రోడ్ ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలైన సంఘటన వెంకటాపురంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం దేవీపట్నం మండలం ఇందుకూరుపేటలో పంచాయతీ కొత్త వీధికి చెందిన తుర్రం సురేష్, ఆయన భార్య భవాని, కొడుకు హేమంత్ కుమార్ దొరతో కలిసి బైకుపై వెళుతుండగా మార్గమధ్యలో కారు ఢీకొంది. దీంతో ముగ్గురూ కింద పడిపోవడంతో గాయాలపాలయ్యారు. వారిని గోకవరం ప్రభుతాసుపత్రికి తరలించారు. సంఘటనపై గోకవరం పోలీస్ స్టేషన్ హెచ్‌సి జి.శ్రీనివాసరావు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

పాము కాటుకు కౌలు రైతు మృతి

ప్రజాశక్తి - పిఠాపురం

మండలంలోని గోకివాడ గ్రామానికి చెందిన కౌలు రైతు కొమ్ము నాగేశ్వరరావు(58) శుక్రవారం పాము కాటుకు గురై మృతి చెందాడు. స్థానికులు, పోలీసుల తెలిపిన వివరాలు మేరకు...శుక్రవారం పొలం పనులకు వెళ్లిన నాగేశ్వరరావు గడ్డి కోస్తుండగా పాముకాటు గురై పొలం నుంచి ఇంటికి వచ్చి స్పృహ తప్పి పడిపోయడన్నారు. అనంతరం నాగేశ్వరరావును పిఠాపురం ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేశారు. మృతుడికి భార్య, వివాహమైన ఇద్దరు అమ్మాయిలు, కుమారుడు ఉన్నారు.

కోచింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న కలెక్టర్

ఫౌండేషన్‌కు మంచి పేరు తీసుకురావాలి

ప్రజాశక్తి - జగ్గంపేట

జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్‌కు మంచి పేరు తీసుకురావాలని పలువురు పిలుపునిచ్చారు. శుక్రవారం జగ్గంపేట శివారు కాపు కళ్యాణ మండపంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత డిఎస్‌సి, టెట్ కోచింగ్ సెంటర్‌ను కలెక్టర్ షాన్ మోహన్, శాసన మండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడు, ప్రత్తిపాడు ఎంఎల్‌ఎ వరుపుల సత్యప్రభ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసేవలో జ్యోతుల నెహ్రూ ముందుం టారన్నారు. నిరుద్యోగులకు ఆర్థిక భారం లేకుండా ఉచితంగా డిఎస్‌సి, టెట్ పరీక్షలకు అవసరమైన శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కేంద్రంలో శిక్షణ తీసుకుంటున్న 432 మంది అభ్యర్థులు ఉన్నతంగా రాణించి జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్‌కు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ, టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్, కూటమి నాయకులు తుమ్మలపల్లి రమేష్, శ్రీనివాస్, అప్పలరాజు, భద్రం, కొత్త కొండబాబు పాల్గొన్నారు.

యానాం వార్తలు

రూ.12,700 కోట్లతో పుదుచ్చేరి బడ్జెట్

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు శుక్రవారం మూడవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా 2024-25 సంవత్సరానికి రూ.12,700 కోట్ల బడ్జెట్‌ను సిఎం రంగసామి శుక్రవారం ప్రవేశపెట్టారు. ఈ ఏడాది నుంచి రేషన్ దుకాణాలు తెరిచి వాటి ద్వారా బియ్యం, పప్పులు, చక్కెర, వంట నూనెలు సబ్సిడీ ధరలకు ఉచితంగా అందజేస్తామని ప్రకటించారు. మత్స్యకారుల వేట నిషేదానికి రూ.6500 నుంచి రూ.8000 పెంచుతున్నట్లు ప్రకటించారు. పుదుచ్చేరిలో 11వ తరగతి విద్యార్థుల కోసం నీట్ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. 10వ తరగతి, ఇంటర్ పుదుచ్చేరి ప్రాంతీయ పబ్లిక్ పరీక్షల్లో మొదటి 3 స్థానాలు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.20వేలు, రూ.15 వేలు, రూ.10 వేలు చొప్పున ప్రోత్సహకాలు ఇస్తామన్నారు. కారైకల్‌లో పురాతన మ్యూజియం, యానాం నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ ఐటిఐలో మోడల్ కెరీర్ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. ఆయుష్ కు సంబంధించి యానాం ఆయుష్ ఆసుపత్రిలో సిద్దా యూనిట్ ఏర్పాటు చేస్తామన్నారు. అయ్యన్న నగర్ ఇంటర్నల్ రోడ్లు డ్రెయిన్లు అభివృద్ధికి రూ.22.80 లక్షల కేటాయించినట్లు చెప్పారు. చైల్డ్ సేఫ్ ఆన్‌లైన్ పథకం ద్వారా యానాంలో చైల్డ్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తామన్నారు. రూ.28 కోట్లతో యానాం, మాహే ప్రాంతాల్లో సీవెజ్ ప్లాంట్ల నిర్మాణానికి అంచనాలు వేస్తున్నట్లు చెప్పారు.

పింగళి వెంకయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

స్వాతంత్ర సమరయోధుడు, జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్యకు ఘనంగా నివాళులర్పించారు. శుక్రవారం సమాచార శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఫెర్రీ రోడ్‌లో ఉన్న ఆయన విగ్రహానికి ఆర్ఎఒ మునిస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ, ఎస్‌పి రాజశేఖరన్, సిఐ షణ్ముగం, ఎస్ఐ మురుగానందం, భగవాన్ పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు వేతనాల పెంపు

ప్రజాశక్తి - యానాం

నియోజకవర్గంలో ఉన్న ఆశ వర్కర్లకు వేతనాలు పెంచుతూ పుదుచ్చేరి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుదుచ్చేరి వ్యాప్తంగా ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు ఇచ్చే వేతనాలు రూ.6 వేలు నుంచి రూ.10 వేలకు పెంచిందని తెలిపారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న నర్సులతో సమానంగా పనిచేస్తున్న ఆశా వర్కర్లకు గుర్తింపు ఉండాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

సిఐగా బాధ్యతలు స్వీకరించిన అంకబాబు

ప్రజాశక్తి - సామర్లకోట

సిఐ అంకబాబు

సామర్లకోట సిఐగా ఆర్.అంకబాబు బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకూ సిఐగా పనిచేసిన సురేష్‌ను ప్రభుత్వం విఆర్‌లో పెట్టింది. ఇప్పటి వరకూ విఆర్‌లో ఉన్న సిఐ అంకబాబు సామర్లకోట సిఐగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మౌనిక, సిబ్బంది స్వాగతం పలికారు.

బాధ్యతలు స్వీకరించిన రూరల్, సర్పవరం సిఐలు

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

సిఐ పెద్దిరాజు

సిఐ చైతన్య కృష్ణ

కాకినాడ రూరల్ సర్కిల్ సిఐగా డిఎస్.చైతన్యకృష్ణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటిదాకా ఇక్కడ పనిచేసిన కె.శ్రీనివాస్‌ను ప్రభుత్వం విఆర్‌లో పెట్టింది. ఇప్పటి వరకూ కాకినాడ ట్రాఫిక్ సిఐగా పనిచేసిన చైతన్యకృష్ణ రూరల్ సిఐగా బాధ్యతలు స్వీకరించారు. అలాగే సర్పవరం సిఐ గా బొక్క పెద్దిరాజు బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన వైఆర్‌కె.శ్రీనివాస్‌ను విఆర్‌లో ప్రభుత్వం ఉంచింది. ఇప్పటి వరకూ విఆర్‌లో ఉన్న పెద్దిరాజు సర్పంవరం సిఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు.

రెడ్డిపల్లి గ్రామంలో శానిటేషన్ పనులు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అధిక వర్షాలు, సీజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని, అలాగే గ్రామంలో ఇటీవల జ్వరాలు వ్యాప్తి చెందడంతో శుక్రవారం అమలాపురం మండలం రెడ్డిపల్లి లో శానిటేషన్ చేపట్టారు. గ్రామ సర్పంచ్ కరాటం ప్రసన్న ప్రవీణ్ ఆధ్వర్యంలో నీరు నిల్వ ఉన్న బోదెలు, కాలువలు, ప్రజల నివాసం వద్ద నీరు నిల్వ ఉన్న ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేసి మలాథిన్ మందు చల్లారు. చర్యలు చేపట్టారు. ముగ్గు, బ్లీచింగ్ చల్లి బోదెలు, గుంటలలో చెత్తాచెదారం వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. దోమల నివారణకు వీధుల్లో పొగ స్ప్రే,ఫాగింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి స్వాతి, ఏఎన్ఎం విజయలక్ష్మి, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పిఆర్‌టియు పోరాటం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ఉపాధ్యాయులు విధి నిర్వహణలో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి పిఆర్ టియు నిరంతరం పోరాటం చేస్తుందని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పేర్కొన్నారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని ఎయిమ్స్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో శుక్రవారం డిఇఒ ఎం.కమల కుమారిని కలిసి సమస్యల పరిష్కారానికి సంఘం చేస్తున్న కృషిని వివరించారు. అనంతరం కార్యాలయానికి వచ్చే వారికి తాగునీరు అందుబాటులో ఉండే విధంగా సంఘం సమకూర్చిన వాటర్ డిస్పెన్సర్ ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు దీపాటి సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శి వాడ్రేవు శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మంగం అమత రావు, టివిఎస్-ఎస్ తిలక్ బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకటాల చంద్రశేఖర్, పద్మనాభం, అప్పారి రామకృష్ణ, డివిఆర్ సుబ్రహ్మణ్యం, పిల్లి హేమ సుందర్, నాళం శ్రీనివాసరావు, భీమ శంకరం సత్య నారాయణ, పల్లం రాజులతో పాటు పలువురు పాల్గొన్నారు.

పిహెచ్‌సి వైద్యునికి ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి - కరప

డాక్టర్ శ్రీనివాస్ నాయక్ ను సత్కరిస్తున్న డాక్టర్ సూర్య ప్రకాష్

స్థానిక పిహెచ్‌సి వైద్యుడు డాక్టర్ శ్రీనివాస్ నాయక్‌కు కాకినాడ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారిగా ఉదోగన్నతి పొందారు. శుక్రవారం పెనుగుదురులోని కాకినాడ సిమ్స్ ఫిజియోథెరపీ కళాశాల యాజమాన్యం అధ్వర్యంలో అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ నాయక్ మాట్లాడుతూ డిఐఒగా ఉద్యోగన్నతి పొందడం సంతోషంగా ఉందన్నారు. ఈ ఉద్యోగన్నతి మరింత బాధ్యతను పెంచిందన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ సూర్య ప్రకాష్ ఆయనను మెమెంటో, శాలువా పూలమాలతో సత్కరించారు.

వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు సరి కాదు

ప్రజాశక్తి - పిఠాపురం

సుప్రీంతీర్పుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న మాలలు

ఎస్‌సి వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మాలజాతి వ్యతిరేకిస్తుందని ఎపి మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు గుబ్బల రాజు అన్నారు. శుక్రవారం స్థానిక మంగాయమ్మరావు పేటలోని మాల మహానాడు కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ధారా వెంకట్రావు అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది. తొలుత పివి.రావు, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో అంబేద్కర్ కల్పించిన హక్కులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం హరించేందుకు ప్రయత్నం చేస్తోంద న్నారు. పార్లమెంటు, రాష్ట్రపతి ఆమోదం లేకుండా వర్గీకరణపై రాష్ట్రాలకు అధికారం ఇస్తూ తీర్పు ఇవ్వడం సరైంది కాదన్నారు. సుప్రీం తీర్పు దేశ సమగ్రతకు విఘాతం కలిగిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపై తమ కార్యా చరణను రూపొందిస్తామని సమావేశంలో తీర్మానిం చారు. అనంతరం నిరసన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుళ్ళ కృష్ణ, కాల్దరి లచ్చిబాబు, బందిలి సూరిబాబు, దడాల సత్తిబాబు, దాసరి అమృత్‌కుమార్, దుగ్గాడ, పాల్గొన్నారు.

ఉచిత ఉపకరణాలకు 249 మంది ఎంపిక

ప్రజాశక్తి - పిఠాపురం

వికలాంగులకు ఉచితంగా అందించే ఉపకరణాలకు 249 మంది ఎంపికైనట్లు విభిన్న ప్రతిభావంతులు వయోవద్ధుల సహాయ సంస్థ సహాయ సంచాలకులు పి నారాయణమూర్తి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక రథాలపేటలోని అంబేద్కర్ మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్‌లో వికలాంగులకు ఉపయోగపడే ఉపకరణాలు ఉచితంగా అందించేందుకు ఎంపిక శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి సుమారు 600 మంది హాజరయ్యారు. వారిలో బ్యాటరీ చార్జింగ్ సైకిల్‌కు 51 ంది, మూడు చక్రాల సైకిల్‌కి 32 మంది, ల్ ఛైర్స్‌కు 26, చంక కర్రలకు 64 మంది, వినికిడి పరికరాలకు 43 మంది, ఇతర పరికరాలకు 33 మొత్తం 249 మంది ఎంపిక అయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఎ వర్మ, జనసేన పార్టీ పిఠాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

డస్ట్ బిన్‌ల పంపిణీ వివాదంపై విచారణ

ప్రజాశక్తి - సామర్లకోట

పంచాయతీ అటెండర్‌ను బెదిరించి డస్ట్ బిన్లు ఎత్తుకుపోయారనే ఫిర్యాదుపై డివిజనల్ పంచాయతీ అధికారి అన్నామని విచారణ నిర్వహించారు. గత నెల 5వ తేదీన అటెండర్‌ను బెదిరించి వైసిపి నాయకులు డస్ట్‌బిన్లు ఎత్తుకుపోయారని మూడెళ్ల శివకుమార్, నున్న సుధాకర్, కరణం బ్రహ్మాజీ ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై శుక్రవారం జరిగిన విచారణలో అటెండర్ నుంచి వివరణ తీసుకున్నారు. పంచాయతీకి పంపిణీ కోసం పంపిన మిగిలినవి ఉన్న డస్ట్ బిన్లను లెక్కించి, తగ్గిన డస్ట్ బిన్లను రికవరీ చేయాలని అటెండర్‌ను డిఎల్‌పిఒ ఆదేశించారు. ఈ విచారణలో ఇఒపిఆర్‌డి కర్రీ హరికృష్ణ సత్యారెడ్డి, గ్రామ కార్యదర్శి రాంప్రకాష్, ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు స్టడీమెటీరియల్ పంపిణి

ప్రజాశక్తి - కరప

నక్కా సూర్యనారాయణమూర్తి మహిళా కళాశాల విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు, పిడికె.శ్రీనివాసురావు సహకారంతో సాన సతీష-బాబు ఫౌండేషన్ ఛైర్మన్ తలాటం హరీష్ చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మార్ని శ్రీనివాసరావు మాట్లాడుతూ డొక్కా సీతమ్మ సేవాసమితి ద్వారా ప్రతి శనివారం మధ్యాహ్న భోజన ఏర్పాట్లు, శ్రీ బాలాత్రిపుర సుందరి దేవి ఆలయానికి కాంపౌండ్ వాల్, దేవతా ప్రతిమలకు రంగులు వేయించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆశాజ్యోతి లోహిదాస్, స్టాఫ్ సెక్రటరీ మారిశెట్టి శ్రీరామచంద్రమూర్తి, కూటమి నాయకులు పాల్గొన్నారు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - ఏలేశ్వరం

ఏలేశ్వరం విద్యుత్ శాఖ సబ్ స్టేషన్ మరమ్మతుల్లో భాగంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఇఇ కె.రత్నాలరావు ఓ ప్రకటనలో తెలిపారు. నర్సీపట్నం, లింగంపర్తి రోడ్డు, కాలేజీ రోడ్లు, తోట వీధి, మార్కెట్ ఏరియా, శివాలయం వీధి, హై స్కూల్ ఏరియా, శిరిడి నగర్, ఎర్రవరం రోడ్డు, లింగంపర్తి, బద్రవరం, సి.రాయవరం, రమణయ్యపేట, లక్ష్మీపురం, జె అన్నవరం, గొంటువానిపాలెం, కిమ్మురు గ్రామాలలో విద్యుత్ నిలుపుదల చేస్తామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

దొరికిన పర్సు అందజేత

ప్రజాశక్తి-ముమ్మిడివరం

దొరికిన పర్సును బాధితుడికి అందజేసిన విత్తనాల సురేష్‌ను పలువురు అభినందించారు.దీనికి సంబంధించి బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఠాణేలంక పెద్ద పేట గ్రామానికి చెందిన నాతి నాగేశ్వరరావు కాకినాడ వెళ్లి తిరిగి వస్తుండగా యానాం పరిసర ప్రాంతాల్లో పర్సు పడిపోయినది. అదే సమయంలో కాకినాడ నుండి ఇంటికి వస్తున్న ఐ.పోలవరం మండలం కేశనకుర్రుపాలెం గ్రామానికి చెందిన విత్తనాల సురేష్ కి దొరికింది. దీంతో అతను ఆ పర్సులో ఉన్న చిరునామా ఆధారంగా బాధిత నాగేశ్వరావు ఇంటికి వచ్చి శుక్రవారం అందజేశాడు. పడిపోయిన పర్సును అందజేసిన సురేష్ కు నాగేశ్వరరావు అతని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ధన్యవాదాలు తెలియజేశారు.

నేటి నుంచి బాల బాలాజీ దర్శనం పునరుద్ధరణ

ప్రజాశక్తి -మామిడికుదురు

వరద ఉధృతి తగ్గిన నేపథ్యంలో శనివారం నుంచి శ్రీ బాల బాలాజీ స్వామి వారి దర్శనం పున్ర ప్రారంభిస్తున్నామని ఆలయ సహాయ కమిషనర్ గ్రంధి మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు వరదలు నేపథ్యంలో రహదారులు జలదిగ్బంధంలో చిక్కుకోవడంతో గత నెల 24 నుంచి స్వామివారి దర్శనం నిలిపివేశామన్నారు ప్రధాన ఆర్ అండ్ బి రహదారి పాటురేవులో కాజ్వే కుంగి పోవడంతో రెండవ మార్గమైన మామిడి కుదురు నుంచి కొర్లగుంట, అప్పనపల్లి బాడవ మీదుగా ద్విచక్ర వాహనాలు, ఆటోలు రాకపోకలు సాగిస్తున్నాయన్నారు

తుని పురపాలక సంఘం

ఆర్ఒసి నెం. 388/2017/ఇ1 — తేది.02-08-2024

"ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

తుని పురపాలక సంఘము నందు బి.పి.ఎస్. - ఎల్.ఆర్.ఎస్. నుండి 5 మరియు సాధారణ నిధుల నుండి 5 పనులు చేపట్టి పూర్తిచేయుటకు "ఇ" ప్రొక్యూర్‌మెంటు ప్లాట్‌ఫారంపై టెండరు ఆహ్వానించడమైనది. సదరు టెండరుకు సంబంధించిన ఇతర వివరములు ది. 05-08-2024 ఉదయం గం॥ 11.00 నుండి www.apeprocurement.gov.in వెబ్‌సైట్‌లో చూడగలరు.

సంప్రదించవలసిన చిరునామా: కమిషనరు, తుని మున్సిపాలిటీ, ఫోన్ నెం. 9849905806, 9849919375, 08854-253506, e-mail: tunimunicipality@gmail.com

సం/- ఎ.వెంకటరావు
కమిషనరు, తుని పురపాలక సంఘం

తెలుగు జాతి కీర్తి పింగళి వెంకయ్య

ప్రజాశక్తి - కాకినాడ

వెంకయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయుడు

తెలుగుజాతి కీర్తి పింగళి వెంకయ్య అని ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బివిఎల్.నాయుడు తెలిపారు. శుక్రవారం ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పింగళి వెంకయ్య 148 వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకయ్య చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఇన్‌ఛార్జ్ మూర్తి, ఎన్ఎస్ఎస్ పిఒలు టి.తేజేశ్వరరావు, ఐ.గౌరీప్రియ పాల్గొన్నారు.

ఈ పంట నమోదుపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - కాజులూరు

ఈ పంట నమోదుపై సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ అధికారి వి.అశోక్ తెలిపారు. శుక్రవారం కాజులూరులో 2024 ఖరీఫ్ పంట కాలానికి సంబంధించిన ఇ పంట నమోదుపై గ్రామ వ్యవసాయ సహాయకులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు తమ సాగు సమాచారం ఈ పంట యాప్ నందు నమోదు చేసుకోవాలని, నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం అందించే పథకాలు చేకూరుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయకులు అనివిల్ల ప్రకాష్, దుర్గాప్రసాద్, కె.సురేష్, లక్ష్మీప్రసన్న, పోతు ప్రసాద్, కనకదుర్గ, నాగేంద్రరావు, శిరీష, మామిడిశెట్టి రామకృష్ణ పాల్గొన్నారు.

ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలి

ప్రజాశక్తి - పిఠాపురం

వికలాంగులకుఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి గౌరవ అధ్యక్షులు పిడుగు గోవిందరాజులు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. వికలాంగులకు రూ.3 వేల నుంచి రూ.6 వేలకు పింఛన్‌ను పెంచిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉచితంగా మహిళలకు బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారని, అదే విధంగా వికలాంగులకుఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాలు కల్పించే అంశంపై ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు.

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి - కోటనందూరు

అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే సహించేది లేదని తుని రూరల్ సిఐ జి.చెన్నకేశవ హెచ్చరించారు. సిఐగా బాధ్యతలు స్వీకరించిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేకాట, కోడిపందాలు, గుండాట, గంజాయి అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపుతామని అన్నారు. శాంతిభద్రతలను కాపాడతామని అన్నారు.

నేడు ఉచిత హోమియో శిబిరం

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని పెదబ్రహ్మదేవం శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సమితి అధ్యక్షుడు తోటకూర గంగాధర్ తెలిపారు. శుక్రవారం శిబిరం సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవతా ఆరోగ్య కేంద్రం సంచార వైద్య సేవా బృందం పర్యవేక్షణలో ఈ శిబిరాన్ని నిర్వహిస్తామన్నారు. వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. సమితి కార్యదర్శి వింజమూరి విశ్వనాథ్ మాట్లాడుతూ ప్రతీ నెలా మొదటి మరియు మూడవ శనివారాల్లో ఈ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నోటీసు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం

S.O.P. 6/2024

Between:
1) గోడి పద్మ
2) గోడి పెద కాంచన
3) గోడి మమత -పిటీషనర్స్
మరియు
ది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, గోదావరి హెడ్ వర్క్స్ డివిజన్, ధవళేశ్వరం, రాజమహేంద్రవరం రూరల్ మండలము. -రెస్పాండెంటు

పై దావా గ్రంధములో పిటీషనర్స్, గోడి వీరమ్మ, W/o. అచ్చన్న గార్కి సంబంధించిన సక్సెషన్ సర్టిఫికెట్ గురించి రెస్పాండెంట్స్ గారిపై దాఖలు చేసినారు. కనుక రెస్పాండెంటుకు ఈ నోటీసు ద్వారా తెలియజేయునది, రెస్పాండెంటు శ్రీ కోర్టు వారి ఎదుట ది. 28-8-2024వ తేదీన హాజరు అయ్యి ఏమైనా ఆక్షేపణలు, అభ్యంతరములు ఉన్న ఎడల అడ్వకేటు ద్వారా గాని, వ్యక్తిగతంగా గాని తెలుసుకోవచ్చును. ది. 28-8-2024న ఉదయం గం॥ 10.30 ని॥లకు హాజరు అయి శ్రీ కోర్టు వారికి విన్నవించుకోగలరు.

జి.మోహన వంశీ
రాజమండ్రి — అడ్వకేటు
ది.28-7-2024 — రాజమహేంద్రవరం

In the Court of the Deputy Registrar of Chits Arbitrator at Kakinada

Present: Smt. P.Rama Lakshmi Patnaick

(Application for reference of a dispute to arbitrator)

A.A.C.F. No. 11 of 2024

Between:
M/s. Port City Chits (P) Limited, rep. by its Foreman/ Director, Kakinada ...Disputant
AND
Gubathala Vino & Others ...Opponents

Opponent No-3: Dayanidhi Simhadri, S/o. S.Lakshmana Rao, age 46 years, School Assistant, Municipal Corporation, Boys High School, Paradesam-peta, Jagannaickpur, Kakinada-2.

Opponent No-4: Punyamanthula Vishnu Murthy, S/o. P.Suryanarayana, age 30 years, Sec. Grade Teacher, Sri Lakshmi Narayana, Hindu Spl. Municipal Primary School, Kakinada-2.

డిస్‌ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ మొత్తం రూ. 3,67,713/-లు రాబట్టుకొనుటకు గాను మీపై దాఖలు చేసిన డిస్ప్యూట్‌లో 3వ అపోనెంట్ మరియు 4వ అపోనెంట్ అయిన మీరు ది. 20-8-2024వ తేదీన ఉదయం 11.00 గం॥లకు డిప్యూటీ రిజిస్ట్రర్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రర్ ఆఫీసు, కాకినాడ వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరై ఎటువంటి ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియపరచుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

By Order of Deputy Registrar of Chits/ Arbitrator
KAKINADA

మహారాజశ్రీ 4వ అదనపుజిల్లా జూనియర్ డివిజన్ జడ్జి వారి కోర్టు : కాకినాడ

I.A. No.385/2024 in O.S.No 481/2024

Between
వెలువల్లి సూర్యనారాయణమూర్తి — పిటీషనర్ / ప్లెయిన్‌టిఫ్
మరియు
పేసుపాటి సేతుమాధవరావు & వగైరాలు — రెస్పాండెంట్లు / డీఫెన్‌డెంట్లు

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది / 1వ రెస్పాండెంట్ అయిన పేసుపాటి సేతు మాధవరావుగారి బకాయిదారులు తరుపున మరియు తన తరుపున వాదిగారి అయిన వెలువల్లి సూర్య నారాయణమూర్తి ఆర్డర్ 1 రూల్ 8 సి.పి.సి. మరియు సెక్షన్ 53, ట్రాఫర్ ఆఫ్ ప్రాపర్టీ యాక్ట్ క్రింద పై దావాను దాఖలు చేసి యున్నారు. కావున పై దావాలో లోకులకు పేసుపాటి సేతు మాధవరావు గారిపై ఎటువంటి క్లయి ములు ఉన్నా ది. 19-8-2024 సం॥ తేదిన ఉదయం గం.10.30 ని॥లు పై కోర్టు నందు హాజరై తమ క్లైములు తెలుపుకోవలసిందిగా ఇందు మూలముగా తెలియపరచటమైనది.

"By Court Order"

కాకినాడ
ది.1-8-2024 — కాకర వెంకటేశ్వరరావు,
అడ్వకేట్, డో.నెం.12-1-40, జవహర్ వీధి, కాకినాడ.
ఫోన్: 0884-2367503, సెల్: 98483 14081

In the Court of the 9th Additional District Judge (MACT) at Kovvur, W.G.Dt.,

M.V.O.P. No. 125/2022

Between:
1. Smt. Vallepu Durga and Others ...Petitioners
AND
1. Sri. Vinodkumar Kadaswamy and Others ...Respondents

Notice to 2nd Respondent

2nd Respondent: G.Palanisamy, S/o. Ganesan, Male, Hindu, Owner of Lorry bearing No. TN 34 X 8013, R/o. D.No. 51/1, Veppadai, Elandakuttal, Kumarapalayam TK, Namakkal Dt., Palliagraharam, Tamilnadu.

In the above matter you are the 1st Respondents and for your appearance the case was posted **to 28-08-2024.** On that day you can appear on your own or through an Advocate before the Hon'ble Court **at 10.30 A.M.** Hence the case is decreed against you in your absence.

(Order of the Hon'ble Court)

KODURI NARASIMHA RAO
Advocate, Kovvur
E.G.Dist., A.P.

మహారాజశ్రీ కొవ్వూరు 9వ అడిషనల్ జిల్లా జడ్జి వారి కోర్టులో

I.A. 359/2024, A.S. /2024

Between:
1) విరాటపు నాగేశ్వరరావు
2) విరాటపు శేషురత్నం
-పిటీషనర్లు (అప్పిలెంట్లు)
Vs

R-1: కోసూరి శ్రీనివాసరావు, S/o. లేటు శ్రీరామమూర్తి, 70 సం॥లు, డోర్ నెం. 24-1-8, ప్రశాంతి ఎన్‌క్లేవ్, ఫ్లాట్-1, రాజమండ్రి.

R-2: కోసూరి వెంకట సత్యనారాయణమూర్తి, S/o. లేటు శ్రీరామమూర్తి, 65 సం॥లు, డోర్ నెం. 27-9-6, సిరి డైరీ ప్రక్కన, జాంపేట, రాజమండ్రి.

వాయిదా: 30-8-2024

పై నంబరు కేసును పిటీషనర్లు, రెస్పాండెంట్లుపై అప్పీలు దాఖలు చేయుటలో గల ఆలస్యము 82 రోజులును Condone చేయించమని దాఖలు చేయగా సదరు కేసులో శ్రీ కోర్టు వారి ద్వారా, పోస్టు ద్వారా మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు కావాలని Avoid చేసినందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం మీపై సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా అమలు జరుపుకొనుటకు ఉత్తర్వులు యిచ్చినందున మీ హాజరు నిమిత్తం పై కోర్టులో ది. 30-8-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరు కావలెను. లేనియెడల మీకు పరోక్షమున తీర్మానించబడును.

SANYASI RAO.K
Kovvur — Advocate, Kovvur
21-7-2024 — Cell: 9848871229

CHANGE OF NAME

I, YADLA BABY RETHNA KUMARI (New name), W/o Krupavaram (late), Lakkavaram Village Malkipuram Mandal, Dr. B.R.Ambedkar Konaseema Dist., A.P., I Hence by declare that my Name has been changed From **KRUPAVARAM** (Old Name) to **YADLA BABY RETHNA KUMARI** (New Name). Hence all my documents and correspondence will continue With My NewName of . **YADLA BABY RETHNA KUMARI**

SSC సర్టిఫికెట్ పోయినది

తంద్రా హరిశ్చంద్ర అభిరామ్, S/o. తంద్రా రఘు, డో.నెం. 3-279/1, ఆర్.కె.అపార్ట్‌మెంటు 2వ వీధి, కడియపు సావరం, తూ॥గో॥జిల్లాలో నివసిస్తున్న నా యొక్క ఒరిజినల్ SSC సర్టిఫికెట్ Roll No. 2109112291 నెంబరు గల SSC సర్టిఫికెట్ ది. 20-7-2024వ తేదీన రాజమండ్రి పాత సోమాలమ్మ గుడి వద్ద గల KFC సెంటర్‌కు జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా పడిపోయినది. ఎంత వెతికిన కనిపించలేదు. కనుక ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కి తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.

తంద్రా హరిశ్చంద్ర అభిరామ్
డో.నెం. 3-279/1, ఆర్.కె.అపార్ట్‌మెంట్
2వ వీధి, కడియపు సావరం
తూ॥గో॥జిల్లా, సెల్: 6304146752

పడిపోయినది

పెద్దాపురం మండలం, కట్టమూరు గ్రామానికి చెందిన సాధనాల వెంకటరమణ, S/o. భద్రరావు తెలియజేయునది ఏమనగా, నా పాస్‌పోర్టు నెంబరు R 5893489 ను తీసుకుని జిరాక్స్ నిమిత్తం 26-7-2024న కట్టమూరు నుండి పెద్దాపురం వెడుతుండగా మార్గ మధ్యంలో పడిపోయినది. దొరికినవారు ఈక్రింది అడ్రసుకు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

ఇట్లు:
సాధనాల వెంకటరమణ
S/o. భద్రరావు
కట్టమూరు, పెద్దాపురం మండలం
సెల్: 9010833803